

నేడు భూభారతిపై అవగాహన సదస్సు

జుక్కల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో రైతు వేదిక భవనంలో నేడు శుక్రవారం భూభారతి సదస్సుకు కామారెడ్డి కలెక్టర్ అశిష్ సంగ్వాన్ కార్యక్రమానికి హాజరువుతున్నట్లు రెవెన్యూ ఆర్ఐ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి రైతులు, అధికారులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని భూమిపై అనుమానాలు ఉంటే సమస్యను పరిష్కారం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతీఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

- న్యాయం కోసం జిల్లాలోని పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కుతున్న బాధితులు
- పలు పోలీసు స్టేషన్‌లలో కేసుల నమోదుకు మీనమేషాలు
- పలువురు ఎస్సైల పనితీరుపై ఆరోపణలు.. కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం
- ఫిర్యాదు వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఉన్నత అధికారులను ఆశ్రయిస్తున్న బాధితులు
- ఉన్నతాధికారులు సీరియస్ అయిన తర్వాత కేసుల నమోదు, విచారణ వేగవంతం
- కామారెడ్డిరూరల్ సర్కిల్ పరిధిలో ఒకరిద్దరు ఎస్ఐలపై తీవ్రమైన ఆరోపణలు
- ఓ కేసు విచారణలో ఎస్సై తప్పు దోవపట్టించే ప్రయత్నంతో ఎస్పీని ఆశ్రయించిన బాధితులు
- ఎస్పీ ఆదేశాలతో కదిలిన పోలీసుఅధికారులు విచారణ వేగవంతం
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ఎస్పీ వేటు.. అయినా మారని తీరు

కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం!



కామారెడ్డి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): "మాకు అన్యాయం జరిగింది సారు.." అని పోలీసుస్టేషన్‌ల మెట్లు ఎక్కుతున్న బాధితులకు సరైన న్యాయం జరగడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేసుల నమోదులో ఆయా పోలీసుస్టేషన్‌లలో పనిచేసే ఎస్సైలు మీనమేషాలు లెక్కిస్తున్నారు. మరికొన్ని పోలీసుస్టేషన్‌లలో కేసులు నమోదు చేసిన విచారణలో మాత్రం తీవ్రజాప్యం చేస్తుండడంతో చెప్పులు అరిగేలా పోలీసుస్టేషన్‌ల చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి ఎదురవుతుంది.ఎవరైన చోటామోటా నాయకులను ఆశ్రయించి సహాయం చేయమని అడిగి వారిని తోడుగా పోలీసుస్టేషన్‌లకు తీసుకువెళ్తే అప్పుడు తీరగా క్రిందిస్థాయి సిబ్బందితో వీరి కేసు ఎంటి అని ఎస్సైలు తెలుసుకుంటున్నారంటే ఏ విధంగా వారి పనితీరు ఉందో అర్థం చేసుకోవచ్చు. తమకు న్యాయంచేయాలని పోలీసుస్టేషన్‌లోకి వెళ్తే కేసులు నమోదు చేయడం లేదని, మరికొందరు కేసులు నమోదు చేసిన విచారణలో జాప్యం చేస్తున్నారని బాధితులను ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఉన్నతాధికారులు సీరియస్ అయిన తర్వాత కేసులు నమోదు చేయడం, విచారణ వేగవంతం చేయడం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనే కామారెడ్డి రూరల్ సర్కిల్ పరిధిలోని రామారెడ్డి పోలీసుస్టేషన్‌లో నెలకొంది.

ఒకరిద్దరు ఎస్ఐలపై తీవ్రమైన ఆరోపణలు

కామారెడ్డి రూరల్ సర్కిల్ పరిధిలో ఒకరిద్దరు ఎస్సైలపై తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేషన్‌కు వచ్చిన బాధితుడికి న్యాయం చేయడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సర్కిల్ పరిధిలోని రామారెడ్డి ఎస్సైకి అనుమానాస్పద హత్య కేసుకు సంబంధించి మూడునెలల కిందట తన తమ్ముడు కనిపించడం లేదని పలువురిపై అనుమానం వ్యక్తం చేస్తు ఓ బాధితుడు ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసిన ఎస్సై నరేష్ విచారణను మాత్రం తీవ్ర జాప్యం చేస్తువచ్చాడు. దీంతో సదరు బాధితుడు గతవారం కిందట ఎస్పీని ఆశ్రయించాడు. ఎస్పీ సదరు ఎస్సైపై సీరియస్ కావడంతోపాటు విచారణను వేగవంతం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిసింది. అయితే బాధితుడు అనుమానించినట్లుగానే సంవత్సరం కిందటే హత్య జరిగిందని అందుకు వివాహేతర సంబంధమే కారణమని విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది. సదరు ఎస్సై ఉన్నతాధికారులను ఆశ్రయించే వరకు కేసు విచారణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సైని ఉన్నతాదికారులు సస్పెండ్ చేశారు. ఈ విషయమే కాకుండా ఇదే సర్కిల్ పరిధిలోని మరో ఎస్సై పనితీరుపై సైతం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కేసులు నమోదుచేయడంలో.. విచారణ చేయడంలో జాప్యం చేస్తారని పైగా బాధితుల పక్షాన ఉన్నట్లుగానే నటిస్తూ అన్యాయం చేసినవారికి ఏ విధంగా కేసును నీరుగార్చవచ్చే సలహాలు ఇస్తుంటాడనే వాదనలు లేకపోలేదు. ఈ సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసుస్టేషన్‌లలోని కేసులను, విచారణ తీరును పరిశీలిస్తే సదరు ఎస్సై పనితీరు బట్టబయలు అయ్యే అవకాశం లేకపోలేదు.

కేసుల నమోదు.. విచారణ చేయడంలో జాప్యం

జిల్లాలోని కామారెడ్డి,ఎల్లారెడ్డి,బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో పలువురు ఎస్సైల పనితీరుపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితుడికి సరైన న్యాయం చేయడం లేదని పైగా కొందరు కానిస్టేబుళ్ల షాడో ఎస్సైలుగా పనిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేషన్ మెట్లు ఎక్కిన ఏ బాధితుడినైన గేటు వద్దే కొందరు కానిస్టేబుల్‌లు మచ్చిక చేసుకునే ప్రయత్నం చేసి మీకు న్యాయం జరిగేలా చూస్తామని ఎస్సైలకు మీ కేసులపై ప్రత్యేక దృష్టిసారించేలా చేస్తామంటూ ఎంతోకొంత ముడుపులు తీసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. వీరి ప్రవర్తన తీరుపై ఎవరైనా బాధితులు నేరుగా ఎస్సైలకు ఫిర్యాదులు చేస్తే అప్పటిమందం తూతూ మంత్రంగా మందలిస్తుండడంతో తిరిగి అదే పంథాను కొనసాగిస్తున్నారు.పైగా పలువురు ఎస్ఐలు వీరి వెనుక ఉండి నడిపిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. భిక్కనూరు సర్కిల్ పరిధిలోని ఓ ఎస్సైపై ఇలాంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. సమగ్ర విచారణ జరిపితే లేదంటే ఇటీవల పలువురు పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులకు సదరు ఎస్సైతోపాటు ఇతర సిబ్బంది పనితీరు బయటపడే అవకాశం ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. పోలీసుస్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలని, కేసులు నమోదుచేయడంతోపాటు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రస్తుత ఎస్పీ ఆయా పోలీసుస్టేషన్‌లకు విజిట్ పెట్టిన సమయంలో ఎస్సైలతోపాటు ఇతర సిబ్బందికి (తరువాయి 6వ పేజీలో..)

విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఎస్సైపై సస్పెన్షన్ వేటు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యం వహించిన రామారెడ్డి ఎస్సై నరేష్‌ను ఐజీపీ చంద్రశేఖర్ సస్పెండ్ చేసినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. గత ఏడాది ఒక వ్యక్తి అదృశ్యమైన కేసులో ఫిర్యాదుదారుడు అనేకసార్లు పోలీసులను ఆశ్రయించినప్పటికీ ఎస్సై నరేష్ వారి గోడును పట్టించుకోకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో ఆలస్యం చేయడమే కాకుండా కనీసం ప్రాథమిక విచారణ కూడా చేపట్టలేదని తెలిపారు. సేవల్లో బాధ్యతలు విస్మరించే పోలీసు అధికారులపై సీరియస్‌గా వ్యవహరించడమేకాకుండా చట్టం ముందు ఎవరు పెద్దవారు కాదని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టె దిశగా పోలీసుశాఖ సమర్థంగా పని చేస్తోందని తెలిపారు.



హడావుడిగా ప్రారంభించారు..
కూలీలు లేక నిలిపివేశారు!

5

పిల్లల్లో స్విమ్మింగ్‌పై పెరుగుతున్న ఆసక్తి
- ఈత నేర్చుకునే వారి సంఖ్య
- స్విమ్మింగ్‌తో మెరుగైన ఆరోగ్యం



ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పెద్దతడుగూర్ రేకుల షెడ్డులో నడుపుతున్న అంగన్‌వాడీ కేంద్రం

రేకుల షెడ్లలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను మార్చాలి

- ఉన్నతాధికారుల ఉత్తర్వుల జారీ

మద్నూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'భానుడి భగభగకు తల్లడిల్లుతున్న చిన్నారులు' అనే కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. వారం రోజుల్లోగా జిల్లాలో రేకుల షెడ్డుల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను స్లాబ్ ఇళ్లలోకి లేదా పెంకుటింట్లోకి మార్చాలని ఉత్తర్వులు జారీచేశారు. ఈ విషయమై మద్నూర్ ప్రాజెక్ట్ సీడీపీవో కళావతి సూచించారు. మద్నూర్ ప్రాజెక్టు పరిధిలో రేకుల షెడ్డుల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను రేకుల షెడ్ల లోంచి మార్చాలని వర్కర్లను ఆదేశించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సరైన ఇళ్ల అద్దెకు దొరకడం లేదని, అయినప్పటికీ అందుబాటులో ఉన్న పరిశీలించి మార్చాలని ఆయా సూపర్‌వైజర్లకు ఆదేశించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వెంటనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని సూచించినట్లు వెల్లడించారు.



బీర్కూర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సంగ్వాన్

భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి చట్టం: కలెక్టర్

బీర్కూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): ప్రజల దీర్ఘకాలిక భూసమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన భూ భారతి చట్టం రూపొందించిందని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం బీర్కూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సును ఏర్పాటుచేశారు. ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాదా బైనామాలను ఈ చట్టం ద్వారా క్రమబద్ధీకరించు కోవచ్చన్నారు. అంతేకాకుండా వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడాని కి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకుంటుందని తెలిపారు. రికార్డుల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఎలా పొందాలనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లత, స్పెషల్ ఆఫీసర్ అనిల్ కుమార్, ఎంపిడిఓ మహబూబ్, ఏఓ కార్తీక్, ఆర్ఐ ఫుల్ సింగ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్: భూభారతి చట్టం ద్వారా రైతులకు భూమి సమస్యలకు పరిష్కారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోగల రైతు వేదికలో భూభారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించారు. ధరణిస్థానంలో భూభారతి ద్వారా భూమి హక్కుచట్టం తీసుకువచ్చినట్లు, ఈ భూభారతి చట్టం ద్వారా రైతులు తమ భూమి వివరాలను సవరణ చేసుకోవచ్చని రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కూడా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, అగ్రికల్చర్ ఏడీఏ అరుణ, మండల ప్రత్యేక అధికారి దయానంద్, ఇంచార్జి ఎంపీడీవో సూర్యకాంత్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, రెవెన్యూసిబ్బంది, ఆయాశాఖల అధికారులు, రైతులున్నారు.

మానవత్వం చాటిన కలెక్టర్

మండల కేంద్రంలోని రైతువేదికలో భూభారతి చట్టంపై కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రైతులకు అవగాహన కల్పించి తిరుగుప్రయాణం అవుతున్నారు. ఈ క్రమంలో కామారెడ్డి కలెక్టరేట్‌కు వెళ్తుండగా బొమ్మన్‌దేవ్‌పల్లి చౌరస్తా ప్రాంతంలో ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో క్షతగాత్రులు రోడ్డుపై పడి ఉండటంతో అటుగా వెళ్తున్న కలెక్టర్ వాహనాన్ని ఆపి క్షతగాత్రులను హుటాహుటినా తన వాహనంలో బాన్సువాడ ఆసుపత్రికి తరలించారు. విధుల్లో బిజీబిజీగా ఉన్నా కలెక్టర్ చూపిన మానవత్వానికి పలువురు ప్రశంసించారు.



క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్న కలెక్టర్

రైస్‌మిల్లుల తీరుపై రైతన్నల ఆగ్రహం

- ధాన్యం నాణ్యతగా లేదన్న సాకుతో వడ్లలారీల అన్‌లోడింగ్ నిలిపివేత
- నాగిరెడ్డిపేటలో రైతుల రాస్తారోకో



రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు



రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్న సీఐ

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యంలో నాణ్యత లేదన్న కారణంగా రైస్‌మిల్లర్లు వరి ధాన్యం లారీల లోడ్‌ను అన్‌లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురిచేయడానికి నిరసిస్తూ మండలంలోని చీనూర్ గ్రామానికి చెందిన రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మండలకేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. హైదరాబాద్-బోధన్ ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో జరిపి ఆందోళన చేశారు. మండలంలోని మాల్తుమ్మెద సొసైటీ ఆధ్వర్యంలో చీనూరు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా ఇప్పటివరకు గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుంచి ఏడు లారీల ధాన్యాన్ని లోడ్ చేసి కేటాయించిన వివిధ రైస్‌మిల్లులకు పంపించారు. అయితే రైస్‌మిల్లర్లు వరి ధాన్యం నాణ్యతగా లేదని, ఔటాన్ సరిగా రావడం లేదన్న సాకుతో వడ్లలారీలను అన్లోడ్ చేయకుండా అలాగే ఉంచారు. ఈ విషయమై సొసైటీ సిబ్బందికీ చెప్పిన సొసైటీ సిబ్బంది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించారని రైతులు ఆరోపించారు. రైతు లకు ఇబ్బందులపాలు చేస్తున్న రైస్‌మిల్లు తీరుపై రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తూ గ్రామంలో కొనుగోలు కేంద్రంలో కాంటాను నిలిపివేసి గురువారం మండల కేంద్రానికి చేరుకొని ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. ఇటీవల జరిగిన సొసైటీ మహాజ న సభలో వివిధ అంశాలపై సొసైటీ అధికారులను ప్రశ్నించినందుకే సొసైటీ సిబ్బంది తమపై కక్ష కట్టారని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతుల ఆరోపించారు. రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎల్లారెడ్డి ఇన్‌చార్జి సీఐ సంతోష్ కుమార్, స్థానిక ఎస్సై మల్లారెడ్డి, ఎల్లారెడ్డి ఎస్సై మహే ష్ ఘటనా స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించబోమని రైతులు (తరువాయి 6వ పేజీలో..)

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే సర్కారు లక్ష్యం

- ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం
- సిల్వర్ జూబ్లీ వేడుకలు మున్ముందు గోల్డెన్ జూబ్లీ వరకూ సాగాలి: రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దేవసేన
- ఘనంగా ఎస్ఆర్ఎన్‌కే డిగ్రీ కళాశాల రజతోత్సవ వేడుకలు



లోగోను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ఉగ్రవాదుల దాడులకు ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కోరుతూ మౌనం పాటిస్తున్న దృశ్యం

బాన్సువాడ, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే సర్కారు లక్ష్యమని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటై 25 ఏళ్లు అయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఎంపీ సురేష్ షట్కార్ ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్, కలెక్టర్, ఎస్పీ, సబ్‌కలెక్టర్లు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేపట్టిన అనంతరం జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులో ప్రాణాల కోల్పోయిన వారి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులను సన్మానించారు. 25ఏళ్ల రజతోత్సవ పైలెట్‌ను రామ్‌నారాయణ కేడియా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగులో పీహెచ్‌డీ చేసి, కవులపై పరిశోధనాత్మక పుస్తకం రాసిన అఫ్రీన్ తన పుస్తకాన్ని ఎమ్మెల్యే పోచారానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ 25ఏళ్ల క్రితం ప్రారంభించిన ఎస్ఆర్ఎన్‌కె డిగ్రీ కళాశాలలో 13వేల మంది విద్యార్థులు చదువుకోగా 10వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని, మిగతా 3వేల మంది ప్రైవేట్ రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. 1994లో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఈ ప్రాంతప్రజల నాయకుల కోరిక మేరకు డిగ్రీకళాశాల కోసం అప్పటి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానని, ఏడాదిపాటు కష్టపడితే 1997లో కళాశాల మంజూరై జీవో ఇచ్చారని తెలిపారు. 28 ఆగస్టు 1998న అప్పటి సీఎం చంద్రబాబు చేతులమీదుగా కాలేజీని ప్రారంభించుకున్నామని చెప్పారు. ఈ కాలేజీ జీవో వచ్చిన తర్వాత స్థలం కోసం చూస్తుండగా అప్పట్లో ఈ స్థలంలో శ్రీ రామ్‌నారాయణ కేడియా ఫ్యాక్టరీ ఉండేదని, కాలేజీ గురించి తెలియగానే ఫ్యాక్టరీ వారు స్థలం సుమారుగా 12 ఎకరాల స్థలాన్ని ఉచితంగా విరాళంగా ఇచ్చారని, అందుకే ఈ కాలేజీకి ఆయనపేరు శ్రీరామ్‌నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అని పెట్టుకున్నామని అన్నారు. ఈ కాలేజీ స్థాపింపబడినప్పటి నుంచి ఈ కాలేజీలో పనిచేసిన అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లు చాలా పట్టుదలతో పనిచేశారని అన్నారు. కాలేజీలో 42మంది టీచింగ్‌స్టాఫ్, 19 మంది నాన్‌టీచింగ్ స్టాఫ్, మూడు కంప్యూటర్ ల్యాబ్స్, 12 సైన్స్ ల్యాబ్స్, 52 క్లాస్‌రూమ్‌లతో అన్ని హంగులతో కొనసాగుతుందన్నారు. బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి (తరువాయి 6వ పేజీలో..)

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బెయిల్

● తల్లి మృతితో 10న దుబాయ్ నుంచి రాక.. అరెస్ట్
● కొడుకును తప్పించబోయి నిందితుడిగా మారిన మాజీ ఎమ్మెల్యే

పంజాగుట్ట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల క్రితం బేగంపేట లోని ప్రజాభవన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కుమారుడిని తప్పించి దుబాయ్‌కి పరారైన బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు గురువారం నాంపల్లిలోని 14వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేశారు. మరణించిన తల్లి అంత్య క్రియల్లో పాల్గొనడానికి దుబాయ్ నుంచి ఈ నెల 10న హైదరాబాద్‌కు చేరుకున్న షకీల్‌ను పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేసి విచారించారు. తల్లి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు అనుమతించారు. కార్యక్రమాలు పూర్తయ్యాక విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో గురువారం ఆయన పోలీస్‌స్టేషన్‌కు రాగా, న్యాయస్థానంలో హాజరుపరిచారు. అనారోగ్య కారణాలు చూపడంతో షకీల్‌కు న్యాయస్థానం బెయిల్ మంజూరుచేసింది. షకీల్ కుమారుడు సాహిల్ అలియాస్ రాహిల్.. రెండేళ్లక్రితం బేగంపేట-ప్రజాభవన్ ముందు బ్యారికేడ్లను ఢీకొట్టి.. తదుపరి పోలీస్ స్టేషన్ నుంచి పరారయ్యాడు. ఈ కేసు నుంచి తన కొడుకును తప్పించబోయినందుకు షకీల్‌ను పోలీసులు నిందితులుగా చేర్చారు. దీంతో షకీల్, ఆయన కొడుకు సాహిల్.. దుబాయ్‌కి పరారయ్యారు.

గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి



ఎక్లాస్‌పూర్‌లో మురికి కాలువలను పరిశీలిస్తున్న డీపీవో

కోటగిరి,ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు సూచించారు. కోటగిరి మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీని గురువారం ఆయన తనిఖీ చేశారు.కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సమస్య, చెత్త సేకరణ సమస్యలపై పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడం లేదని పలువరు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని పలు వార్డులను ఆయన పరిశీలించారు. పారిశుధ్య సమస్యలు అధ్వానంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

● పంచాయతీ కార్యదర్శిపై విచారణ

ఎక్లాస్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వాతి పనితీరుపై ఇటీవల గ్రామానికి చెందిన కొందరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ విచారణకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో డీపీవో శ్రీనివాస్ రావు గ్రామస్థుల సమక్షంలో విచారణ చేపట్టారు. పంచాయతీ కార్యదర్శి విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారు. సమస్యను ఏ మాత్రం పట్టించుకోవడం లేదని డీపీవో దృష్టికి తీసుకువచ్చారు. డీపీవో శ్రీనివాస్ రావు పంచాయతీ కార్యదర్శి పనితీరు మార్చుకోవాలని సూచించారు. విచారణ నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని డీపీవో తెలిపారు. ఆయన వెంట డీఎల్‌పీవో నాగరాజు, ఇన్‌చార్జి ఎంపీడీవో చందర్ తదితరులున్నారు.

నర్సింహస్వామి ఆలయంలో దొంగల హల్‌చల్



చోరీ జరిగిన వివరాలను సేకరిస్తున్న ఎస్సై వంశీ కృష్ణారెడ్డి

ఎడపల్లి, ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామశివారులో గల శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దొంగతనం జరిగిందని ఆలయ ఈఓ నాయకం రాములు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ఆలయ ముఖద్వారం తాళం పగుల గొట్టి ఆలయంలోకి ప్రవేశించి ఆలయ అర్ధమండపంలో ఉన్న హుండీ తాళాన్ని పగుల గొట్టారు.హుండీలో ఎలాంటి డబ్బు వారికి దొరకక పోవడంతో ఆలయ కార్యాయంలో ఉన్న మూడు బీరువాలను పగులగొట్టి అందులో ఉన్న పుస్తకాలను, వివిధరకాల కాగితాలను, ఇతర వస్తువులను చిందర వందరగా పడవేశార న్నారు. ఇట్టి విషయమై ఎడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై వేలిముద్రల వివరాలను సేకరించి కేసు నమోదు చేశారన్నారు.

ఏర్గట్ల కేజీబీవీలో మిగులు సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఏర్గట్ల, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 6,7,8,9 తరగతులకు సంబంధించిన మిగులు సీట్లకుగాను దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ఎస్‌వో సంధ్య గురువారం ఒప్రకటనలో తెలిపారు. దీనికై విద్యార్థికి సంబంధించిన పత్రాలు తీసుకొని స్థానిక పాఠశాలలో నమోదు చేసుకోవాలని సూచించారు.

హార్వెస్టర్ ఢీ కొని యువకుడి మృతి

ముప్కాల్,ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండల కేంద్రంలో బుధవారం రాత్రి హార్వెస్టర్ ఢీకొని ఏలేటి మణికాంత్‌రెడ్డి (31) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.రాత్రి7గంటల సమయంలో ముప్కాల్ లోని గాంధీ విగ్రహం వైపునుంచి పాత జాతీయరహదారి పక్కన నుండి మణికాంత్‌రెడ్డి నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న హార్వెస్టర్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపినిడ్రైవర్ మణికాంత్‌రెడ్డిని ఢీ కొట్టగా తీవ్రగాయాలయ్యాయి.కుటుంబ సభ్యు లు చికిత్స నిమిత్తం ఆర్మూర్ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెంది నట్లు ధ్రువీకరించారు. మృతుడి తండ్రి గంగాధర్ ఫిర్యా దు మేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మగ్గిడిలో వాలీబాల్ శిక్షణ శిబిరం

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):ఆర్మూర్ మండలం మగ్గిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గురువారం వేసవి వాలీ బాల్ శిక్షణ శిబిరాన్ని హెచ్‌ఎం హరిత ప్రారంభించారు. 15 రోజుల పాటు క్రీడాకారులకు వాలీబాల్ ఆటలో మెలకువలను నేర్పించనున్నట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు మధుసుదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు తౌడుశెట్టి సుమన్, నర్సారెడ్డి, అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేడు భూభారతిపై అవగాహన సదస్సు

ఇందల్వాయి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):మండలంలోని ఇందల్వాయి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 12గంటలకు ఇందల్వాయి రైతువేదికలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు ఉంటుందని తహసీల్దార్ వెంకట్రావ్ తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు వస్తున్నారని మండల రైతులు, ప్రజలు భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పహల్గాంలో పర్యాటకులపై ముష్కరులు దాడి చేయడం హేయమైన చర్య



పచ్చలనడ్కుడలో పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి అర్పిస్తున్న యువకులు



ధర్పల్లిలో క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు



పోచంపాడ్‌లో పహల్గాం మృతులకు నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):భారత దేశాన్ని ఎదుర్కొనే దమ్ములేక శత్రుదేశాలు చేస్తున్న పిరికిపంద, హేయమైన చర్య అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వద్ద పహల్గాం టెర్రరిస్టుల దాడిలో అసువులు బాసిన అమరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో తీవ్రవాదులు అమాయక పర్యాటకులపై చేసిన దాడిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగ ఖండిస్తుందన్నారు. అసువు బాసిన అమరులకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన నివాళులు, సంతాపం ప్రగాడ సానుభూతిని ఆయన తెలియజేశారు. ఇంటలిజెన్సి కట్టుదిట్టమైన భద్రత వైఫల్యం వల్లనే ముష్కరులు ఈ చర్యకు పాల్పడే సాహసం చేశారన్నారు. ఇటువంటి చర్యలు జరగడం బాధకరమని, మళ్లీ ఇలాంటి దాడులు జరుగకుండా భద్రతను కట్టుదిట్టం చేయడం ఇంటలిజెన్సి వ్యవస్థను బలోపేతం చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. భారత సైన్యం, భారత వ్యవస్థ గొప్ప జాతీయవాదంతో ముందుకు వెళ్తుందన్నారు. భారత సైన్యం, ప్రజల్లో ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా దాడులు చేసిన ముష్కరులపై చెంపపెట్టులాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. దాడులు చేసిన వారిపై, ప్రోత్సహించిన సంస్థలపై శత్రుదేశాలకు భారతదేశ పక్షాన దీటైన జవాబు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి:జమ్మూ కాశ్మీర్ పహల్‌గామ్‌లో జరిగిన సంఘటనకు నిరసనగా గ్రామస్తులు గురువారం రాత్రి స్థానిక గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పార్టీలకు అతీతంగా జరిగిన ఈ ర్యాలీలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

వేల్పూర్:వేల్పూర్ మండలం పచ్చల నడ్కు డ, రామన్నపేట్ గ్రామాలలో యువకులు పహల్గాం మృతులకు కొవ్వొత్తు లతో ఘనంగా నివాళులు అర్పించారు. గత రెండురోజుల క్రితం పహల్గాం సమీపం లో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దాడిలో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులందనికి ఈ సందర్భంగా ప్రగాడ సంతాపం తెలియజేస్తు వారి ఆత్మకు శాంతి కలుగాలని కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు,పాల్గొన్నారు.

నిజామాబాద్ కల్చరల్:జమ్మూకాశ్మీర్‌లో అమాయకులపైన ఉగ్రవాదులు దాడి చేయడం అమానుషమైన ఘటన అని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌లాల్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లోని పహల్‌గామ ప్రాంతంలో నిరాయుధ యాత్రికులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య అని అన్నారు. ఇది మన దేశ ఆత్మపై జరిగిన దాడి అని అన్నారు.మానవ సమాజాన్ని తలదించేలా చేసిన ఈ చర్యకు కాశ్మీర్ అభివృద్ధిని అడ్డుకోవాలని కుట్రలో భాగమని అన్నారు. ఉగ్రవాదుల దాడులలో మరణించిన వారికి మనోధైర్యం ఇవ్వాలని ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు.

మెండోర: కాశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టు లపై ఉగ్రదాడిని పోచంపాడ్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు టీఎన్జీవోస్ ఉద్యోగులు తీవ్రంగా ఖండించారు. గురువారం పోచంపాడ్ నీటి పారుదల శాఖ కార్యా లయం వద్ద ఉద్యోగులు ఉగ్రముఖాల దాడిలో మృతిచెందిన వారి కుటుం బాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతులకు కొవ్వొత్తులతో నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ టీఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షు డు ప్రవీణ్ రాజ్ మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకొని జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచి వే యాలని కోరారు. ఇలాంటి అనాగరిక చర్యలు పునరావృతం కాకుండా చర్య లు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ చక్రపాణి, డిఎస్ఈ లాల్‌సింగ్, డీఈఈలు గణేష్, సుకు మార్, ఏఓరమణ, సూపరింటెం డెంట్లు గోదావరి, రవీందర, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్: పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. ఆర్మూర్ పట్టణంలో గురువారం సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు పెద్ది వెంకట్‌రాములు, ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ అత్యంత హేయమైన ఈ దాడికి పాల్పడిన ముష్కరులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కుతాడి ఎల్లయ్య, ఇడగొట్టి సాయిలు, కుల్దీప్ శర్మ ,నవీద్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: జమ్మకాశ్మీర్ పహల్గాం లో లస్కరేతోయిబా ఉగ్రదాడి పాశవిక, అనాగరికమైన చర్యఅని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లాల కమిటి కార్యదర్శి వి. ప్రభాకర్, డివిజన్ కార్యదర్శి బి దేవారాం తీవ్రంగ ఖండించారు. కమ్మర్‌పల్లి పార్టీ కార్యలయంలో ఏర్పటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు పహల్గంలో దాడి అత్యంత క్రూరమైదన్నారు. 28 మంది పర్యాటకులుగా కుటంబసభ్యులతో వచ్చిన భారత పౌరులను, విదేశి పౌరులను, నూతన దంపతులను పొట్టనపెట్టుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. సాదారన పర్యాటకులేలక్ష్యంగా ఆర్మీయునిఫామ్‌లో వచ్చి పిట్టలను కాల్చిచంపినట్లు చంపడం ఆటవిక ర్యలను నిదర్శనమన్నారు. ఈ దాడులను యావత్ భరత్ ముక్తకంఠంతో ఖండిస్తున్నదన్నారు. ఉగ్రదాడులకు పాల్పడుతున్నవారిపై యావత్ భారత దేశం ఐఖ్యంగా పోరాడుతుందన్నారు. జమ్ములో శాంతిని నెలకొల్పామని గొప్పలు చెప్పుకుంటున్న నరేంద్ర మోదీ మీ అంతర్గత సమాచారం అందించే కేంద్ర వైఫల్యం, భద్రత వైఫల్యమన్నారు. జమ్ములో 370ఆర్టికల్ రద్దుచేసి రాష్ట్రాన్ని కేంద్రమే అధీనంలోకి తీసుకుని స్వచ్ఛతను హరిండమేఅవుతుందన్నారు. సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సారా సురేష్, జికిషన్, అశోక్, రాష్ట్ర నాయకులరాలు సత్తెక్క తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రదాడి అమరులకు నివాళులు

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉగ్రదాడిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించామన్నారు. అమాయకుల ప్రాణాలను తీసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, నాగేశ్వర్ రావు, మందర్నా రవి, పాషామొయినోద్దీన్, హరికాంత్ చారి, గుండెటి శంకర్, శరత్ రెడ్డి, దాము, అల్లె రమేష్, కలీల్, తలారి నవీన్, సంగ్రామ్, ప్రభాకర్, రాములు, ఆదినారాయణ, ప్రమోద్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

● బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు గురువారం సాయంత్రం ఉగ్రదాడి అమరులకు నివాళులు అర్పించారు. కోటగిరి, పోతంగల్ గ్రామాలలో కొవ్వొత్తులతో ర్యాలీలు నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో అమరులైన కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. కోటగిరిలో సీపీఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ 370యాక్టు తొలగించిన తర్వాత ఉగ్రవాదుల దాడులు ఉండవని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన ఇలాంటి సంఘటనలు జరగడం క్షమించరానిదని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని క్రూకటి వేళ్లతో తీసివేసి దేశంలో శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గంగాధర్, రాములు, శంకర్, సాయిలు, పోతంగల్‌లో భజరంగ్ హన్మాండ్లు, హకీం, ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పైసలు కొట్టు..నీళ్లు పట్టు..!

● పైసలు ఇస్తే వాల్ ఎక్కువగా తిప్పుతున్న వాటర్‌వర్క్స్‌సిబ్బంది
● ఇదేంటని ప్రశ్నించిన వారికి తక్కువ నీరు సరాఫరా అయ్యేలా మాయ
● మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు కరువు

కామారెడ్డిటౌన్,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి మున్సిపల్‌లో పరిధిలో పనిచేసే పలువురు వాటర్ వర్క్ సిబ్బంది పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పైసలు కొట్టు..నీళ్లు పట్టు అనేవిధంగా వారి వ్యవహారశైలీ సాగుతుంది. ప్రస్తుతం ఎండలు మండిపోతుండడంతో బిందెడు నీటి కోసం ప్రజలు నానా తంటాలు పడాల్సి వస్తుంది. నిత్యవసరాల కోసం కావాల్సిన నీరు అందకపోవడంతో ప్రజలు నీటిని కొనేందుకు సిద్ధం అవుతున్నారు. ప్రజల అవసరాన్ని కొందరు తమ స్వార్థానికి ఉపయోగించుకుంటూ డబ్బులు వెనక్కేసుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.జిల్లా కేంద్రంలోని 16 వ వార్డుకి మున్సిపల్ ద్వారా నీరు సరాఫరా అవుతుంటుంది. ఆ నీటిని అందించేందుకు ఆ వార్డులో పనిచేస్తున్న వాల్ ఆపరేటర్ పైసలు ఇచ్చిన వారికి ఒకరకంగా వాల్ తిప్పడం చేస్తు, ఇదేంటని ప్రశ్నించిన వారికి తక్కువ నీరు సరాఫరా అయ్యేలా మాయ చేస్తున్నాడని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. సదరు వ్యక్తి పనితీరుపై విసుగు చెందిన కాలనీవాసులు మున్సిపల్ ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేశారు.అయిన సదరు ఆపరేటర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రస్తుతం వార్డులో ప్రజల వద్ద ఇబ్బడిముబ్బడిగా పైసలు వసూలు చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వని వారికి నిత్యవసరాలకు సరిపడ నీటిని అందించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులకు సదరు ఆపరేటర్ వ్యవహారశైలిపై వివరించిన కనీసం స్పందించకపోవడం ఎంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.వెంటనే ఆపరేటర్‌ను మార్చి తమ ఇబ్బందులను తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

అక్లూర్‌లో బాధితకుటుంబానికి పరామర్శ



కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి

వేల్పూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం అక్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి మత్యమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్‌రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలను మల్లారెడ్డిని అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ శ్రీధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఆత్మరామ్, సొసైటీ డైరెక్టర్లు గంగాధర్, నాయకులు మోహన్, చిన్నహన్మాండ్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

ప్రజలు భక్తిమార్గంలో నడవాలి:పిట్ల కృష్ణమహరాజ్

● కల్దుర్కిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

బోధన్‌రూరల్,ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో గల శ్రీ ఆంజనేయ ఆలయం వద్ద గురువారం ధ్వజాస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్ హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రకాష్ పటేల్, గ్రామ కమిటీ చైర్మన్ బంటు గంగాధర్, రాజన్న, సాయిపటేల్, వేద పండితులు సిద్దయప్ప మహరాజ్, శివప్రసాద్ మహరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ న్యాయాధికారిగా శ్రీదేవి బాధ్యతలు

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):పట్టణంలోని మున్సిఫ్‌కోర్టు సీని యర్ సివిల్ న్యాయాధికారిగా శ్రీదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన సీనియర్ సివిల్‌న్యాయాధికారి నసీమ్ సుల్తానా బదిలీపై నాగర్ కర్నూల్ వెళ్లడంతో ఆమె స్థానంలో రంగారెడ్డి జిల్లా ఎల్‌బీనగర్ కోర్టులో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శిగా సేవలందించిన శ్రీదేవి బదిలీపై వచ్చి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా బార్‌అసోసి యేషన్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం ఇచ్చి ఆమెకు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు నవనాథ్ సిద్దుల గుట్టపై శివాలయంలో కుటుంబ సమే తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జూనియర్ సివిల్ న్యాయాధికారి వేముల దీప్తి, అడి షనల్ జూనియర్ సివిల్ న్యాయాధికారి నెల్లి సరళరాణి, సెకండ్‌క్లాస్ న్యాయాధికారి గట్టు గంగాధర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్, ఏజీపీ చిన్నరెడ్డి, అడిషనల్ పీపీ ఖాందేష్ శ్రీనివాస్, అసిస్టెంట్ పీపీరామకృష్ణ,న్యాయవాదులు, బార్‌అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

దుబాయ్ డ్యాన్స్ ఫెస్టివల్‌కు ఆర్మూర్ విద్యార్థిని ఎంపిక

ఆర్మూర్‌రూరల్,ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):దుబాయిలో నిర్వహించ నున్న ఇండియన్ క్లాసికల్ డ్యాన్స్ ఫెస్టివల్‌కు ఆర్మూర్‌కు చెందిన విద్యార్థిని సదామ స్తుల శ్రీయాన్షి ఎంపికయ్యారు.సదమస్థుల రమణ, సంధ్యరాణి దం పతుల కుమార్తె శ్రీయాన్షి ఆర్మూర్ లోని నటరాజ నృత్యనికేతన్‌లో డాక్టర్ మృణాళిని వద్ద శిక్షణ పొందుతోంది. ఈ నెల 26వ తేదీన దుబాయి లోని అబిటాట్ స్కూల్ అజ్మాన్‌లో జరుగనున్న ఇండియన్ క్లాసికల్ డ్యాన్స్‌ఫెస్టివల్‌లో కూచిపూడి, ఆంధ్ర నాట్యంలో ప్రదర్శన ఇవ్వనుంది. డ్యాన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన శ్రీయాన్షిని కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): చింత పండు దులిపేందుకు చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడటంతో, ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో వ్యక్తి చాకలి పెంటయ్య (67) మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచేపల్లి గ్రామానికి చెందిన చాకలి పెంటయ్య నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం బోనాల పండుగ ఉండటంతో తన మేన కోడలు ఇంటికి ఆయన బుధవారం వచ్చాడని తెలిపారు. మేన కోడలు ఇంటి వెనకాలే ఉన్న చింత చెట్టుకున్న చింత పండు దులిపేందుకు చెట్టు ఎక్కాడని, చింత పండు దులిపే క్రమంలో కాలుజారి కింద పడి తీవ్రంగా గాయపడినట్లు ఆయన తెలిపారు. గాయపడిన పెంటయ్యను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ సూచన మేరకు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని కుమారుడు చాకలి తుకారం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిర్వహించినట్లు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పాతూర్‌లో గుర్తు తెలియని మహిళా మృతదేహం

నందిపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాతూర్ పంట పొలాల్లో గురువారం గుర్తు తెలియని మహిళా శవం లభ్యమైనట్లు ఎస్ఐ ఎం చిరంజీవి తెలిపారు. ఏర్రం పోశెట్టి వ్యవసాయ భూమిలో 3లేదా 4 రోజుల కిందట మల విసర్జనకు వచ్చి కాలుకు ఉన్న కడియం గెట్టుపై ఉన్న ఇనుప కంచెకు తట్టుకొని ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెంది ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. మృతురాలికి 50 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఒంటిపైన పసుపు రంగుచీర, గులాబి రంగు స్వెటర్, కుడి కాలికి వెండి కడియం ధరించి ఉందని ఎస్ఐ వివరించారు. స్థానిక రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

కామారెడ్డి జిల్లా పీసీసీ పరిశీలకుడిగా వేణుగోపాల్ యాదవ్

కమ్మర్‌పల్లి,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):కాంగ్రెస్ పార్టీ సంస్థగత ఎన్నికలు బూత్‌స్థాయి నుంచి గ్రామ మండల జిల్లా కమిటీల కామారెడ్డి జిల్లా ఎన్నికల పరిశీలకులుగా ప్రదేశ్‌కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాసవేణుగోపాల్ యాదవ్‌ను నిమమిస్తు పీసీసీ అధ్యక్షుడు బొమ్మమహేష్ కుమార్ గౌడ్ అదేశాలు జారీ చేచసినట్లు వేణుగోపాల్ యాదవ్ తెలిపారు. పార్టీ పటిష్ఠతనే ధ్యేంగా కమిటీల నియామకం జరగాలని పార్టీ కోసం కష్టపడిన వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక దొరుకుతుందని ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీలో మంచి అనిపించుకోవాలని అది ప్రతీ ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

బాద్గుణలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు రైతుల ఎదురుచూపు

నందిపేట్,ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): నందిపేట మండలంలోని బాద్గుణ గ్రామంలో ఇప్పటి వరకు వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేక పోయారు. సుమారు 20 రోజుల నుంచి స్థానిక రైతు వరిధాన్యాన్ని కుప్పలు పోసి కేంద్రం కోసం ఎదురుచూస్తున్నారు. బాద్గుణ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఐకేపీ అధికారులకు ఆదేశాలిచ్చారు. కూలీల కొరత ఉండడంతో వారు ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయలేకపోయారు. దీంతో స్థానిక రైతులు డొంకేశ్వర్ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం అధికారులను సంప్రదించారు. కూలీల కొరత ఉండడంతో వారుసైతం చేతులెత్తేశారు.ఉన్నతాధికారులు స్పందించి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనేఏర్పాటు చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు అయినట్లు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని కట్ట కింద తండాకు చెందిన మాలోత్ గురునాథ్ గత సంవత్సరం క్రితం అదే గ్రామానికి చెందిన సోమేశ్వర్ పొలంలో కేజీ వీల్ పని చేయగా, ఆ పనికి సంబంధించిన డబ్బులు ఇవ్వకపోవడంతో ఈనెల 23న సోమేశ్వర్ తన పొలంలో హార్వేస్టర్‌తో వరి కోస్తుండగా అడ్డుపడి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పొలం వద్ద గొడవ చేయడంతో విషయం తెలుసుకున్న సోమేశ్వర్ గురునాథ్ ఇంటికి వెళ్లి ఆగ్రహంతో పోయి గొట్టంతో దాడి చేయగా గురునాథ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. భార్య మౌనిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రజావేదికలో ఉపాధి పనుల సామాజిక తనిఖీ

నిజామాబాద్ రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూరల్ మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజావేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం నుండి ఉపాధి హామీ పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌డీవో సాయాగౌడ్, డీవీవో నారాయణ, ఎంపీడీవో రాంనారాయణ, సాయి జ్ఞానేందర్, ప్రదీప్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో, ఈసీలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న చెరువులను కాపాడాలి

భీమగల్ ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలో కబ్జాలకు గురవుతున్న చెరువులను కాపాడాలని రైతులు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు దృష్టికి తీసుకువచ్చారు. సదస్సులో రైతుల అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఆర్డీవో తెలపడంతో బెజ్జోర రోడ్డులో గల రాగులకుంట పూర్తి విస్తీర్ణం 19 ఎకరాలు ఉండగా 9 ఎకరాలకు పైగా కబ్జాకు గురైందని కనుక రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకోవాలని రైతులు, మత్స్యకారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మొగిలి చెరువు విస్తీర్ణం కూడా కబ్జాకు గురైందని రైతులు తెలిపారు.

ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం

కోటగిరి,ఏప్రిల్24(ఆంధ్రజ్యోతి): రుద్రూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీపీవో శ్రీనివాస్ రావు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

బాల్కొండ:బాల్కొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద గురువారం జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవాన్ని నిర్వ హించారు. అంతకుముందు ప్రత్యేక గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలే అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా యతీ సిబ్బంది, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

ఆలూర్: ఆలూర్ మండల కేంద్రంలో పంచా యతీ రాజ్ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీ వో గంగాధర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థ భారత రా జ్యాంగంలో భాగంగా గ్రామీణ ప్రజలకు స్థానిక పరిపాలనలో భాగస్వా మ్యం కల్పించే అవకాశం ఇచ్చిందన్నారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజ లింగం,శ్రీనివాస్, నసీర్,కిశోర్, దినేష్, నవీన్, చంద్ర శేఖర్, వందన పాల్గొన్నారు.

చలివేంద్రంలో కానరాని తాగునీరు

డొంకేశ్వర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి):వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాలు నిరుపయోగంగా మారాయి. డొంకేశ్వర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మంచినీటి కుండలు లేక ఫ్లెక్సీ పందిరే దర్శన మి స్తుంది. వేసవి కాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రం పందిర్లకే పరిమితమైంది. నిత్యం ఈ రహదారి వెంట అనేకమంది రాకపోకలు సాగిస్తుంటారు. వేసవికాలంలో దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రం అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడంతో చలివేంద్రంలో మంచినీరు లేక ఖాళీ పందిరి దర్శనమిస్తుంది.

గుమ్మిర్యాల్‌లో పేకాటరాయుళ్లపై దాడి

ఏర్గట్ల,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి):మండలంలోని గుమ్మిర్యాల్ గ్రామంలో గురువారం పేకాట ఆడుతున్న వారి దాడి చేసి నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైరాము తెలిపారు. ఎస్సైరాము తెలిపిన వివరాల ప్రకారం గుమ్మిర్యాల్ గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించగా నలుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 1180 నగదు, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.



కొనుగోలు కేంద్రం వద్ద గల వరిధాన్యం కుప్పలు

హడావుడిగా ప్రారంభించారు..
కూలీలు లేక నిలిపివేశారు!

మహమ్మద్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కన్నీళ్లే మిగిలేలా ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు పడుతుండడంతో పండించిన ధాన్యం ఏమైపోతుందోనని ఆవేదన చెందుతున్నారు. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి హమాలీలు లేక నిలిపివేస్తున్నారు. కోమలంచ గ్రామంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేయగా అక్కడ మాత్రమే ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కొనసాగుతుంది. హసన్‌పల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయడం లేదని రైతులు వాపోతున్నారు. తీవ్రమైన ఎండలు భరించి ధాన్యం ఆర బెడుతున్న కొనుగోలు మాత్రం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కూలీలను రప్పించి త్వరగా తూకం వేయాలని కో రుతున్నారు. ఈ విషయంపై ఐకేపీ ఏపీఎం రామ్‌నారాయణ గౌడ్‌ను వివరణ కోరగా హామాలీలు బీహార్ నుంచి రావడంలో కాస్త ఆలస్యం అవడం వాస్తవమేనని, తొందర్లోనే రప్పించి కొనుగోలు వేగవంతం చేస్తామని తెలిపారు.

ఆంధ్రజ్యోతి లక్కీడ్రా విజేతలకు బహుమతుల అందజేత

నిజామాబాద్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): అక్షరమే ఆయుధంగా దమ్మున్న కథనాలతో ప్రజల పక్షాన నిలుస్తున్న 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు పట్టం కట్టింది. ఆంధ్రజ్యోతి 22వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 24వ తేదీన నిర్వహించిన 'కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా'లో నిజామాబాద్ యూనిట్ పరిధిలో విజేతలుగా నిలిచినవారు గురువారం సాయంత్రం నిజామాబాద్ యూనిట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందుకున్నారు. ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, బ్యూరో ఇన్‌చార్జి సంపత్‌రావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్, అకౌంటెంట్ శేఖర్ విజేతలకు బహుమతులు అందజేశారు. లక్కీడ్రా నిర్వహణలో భాగంగా గతేడాది నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు 4నెలల పాటు కూపన్లను ప్రచురించి వాటిని పాఠకుల ద్వారా స్వీకరించి.. గత మార్చి 24న నిజామాబాద్ అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, కాకతీయ విద్యాసంస్థల డైరెక్టర్ రామోజీరావు, డిచ్‌పల్లి ఎస్సై యండి షరీఫ్ చేతుల మీదుగా డ్రా తీశారు. అతిథులు నిజామాబాద్‌యూనిట్ (నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలు) పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలతోపాటు 100 మంది కన్సోలేషన్ విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో మొదటి బహుమతి విజేతగా నిలిచిన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన తిరునగిరి వెంకట రమణకు గురువారం 100సీసీ బైక్‌ను అందజేశారు. అలాగే ద్వితీయ బహుమతి విజేత కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలకేంద్రానికి చెందిన నందాల రాంచందర్‌కు 185లీటర్ల రిఫ్రిజిరేటర్‌ను అందజేయగా, మూడవ విజేతగా నిలిచిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన రహీమున్నీసాకు 32 ఇంచుల టీవీని అందజేశారు. విజేతలు మాట్లాడుతూ.. పాఠకులుగా ఉన్న తాము ప్రతీరోజు ఆంధ్రజ్యోతి దినపత్రిక చదవడంతోనే తమ దినచర్య మొదలవుతుందని పేర్కొన్నారు. పాఠకుల కోసం 'ఆంధ్రజ్యోతి' ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.



ప్రథమ విజేత తిరునగిరి వెంకట రమణకు బైకును అందజేస్తున్న ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ నల్ల తిరుపతిరెడ్డి, ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్, బ్యూరో సంపత్‌రావు, అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ మార్క భాస్కర్



రెండవ బహుమతి రిఫ్రిజిరేటర్‌ను అందుకుంటున్న రాంచందర్



మూడవ బహుమతి టీవీని అందుకుంటున్న రహీమున్నీసా



కన్సోలేషన్ బహుమతిని అందుకుంటున్న విజేత

మాక్లూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

మాక్లూర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం రాత్రి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య ఆక స్మికంగా తనిఖీ చేశారు. రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించారు. రికార్డులను పరి శీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సిబ్బందితో సీపీ మాట్లాడారు. సాదకబాధకాలను తెలుసుకున్నారు. పని తీరును మెరుగు పర్చుకోవడానికి సూచనలు, సలహాలు చేశారు. దొంగతనాల నియంత్రణ, మత్తు పదార్థాల సరఫరా, పెట్రోలింగ్‌పై దృష్టి పెట్టాలని సీపీ సాయి చైతన్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కానిస్టేబుళ్లగా పనిచేస్తున్న ఏడుగురికి హెడ్‌కానిస్టేబుళ్లగా పదోన్నతి లభించగా గురువారం సీపీ సాయిచైతన్య అభినందించారు. రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ నుంచి హెడ్‌కానిస్టేబుళ్లగా ఏడుగురు ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన కానిస్టేబుళ్ల సీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత కొద్ది కాలంగా ప్రమోషన్‌ల కోసం ఎదురు చూస్తున్న కానిస్టేబుళ్లకు హెడ్‌కానిస్టేబుళ్లగా పదోన్నతి లభించడం తో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతి పొందిన వారిలో కె.గంగాప్రసాద్ (రుద్రూర్), కె.ఉషాశేఖర్ (మోపాల్), ఏ.భూమ్‌రాజ్ (2 టౌన్ నిజామాబాద్), ఎన్.శ్రీనివాస్ రాజ్ (2టౌన్ నిజామాబాద్), సయ్యద్ అఫ్జల్ (ఆర్మూర్), జె.కెర్భాజి (సీసీఎస్)లు ఉన్నారు.



మాక్లూర్ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ సాయి చైతన్య

నిర్మల్ జిల్లా పీసీసీ పరిశీలకుడిగా శేఖర్‌గౌడ్



నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ జిల్లా పరిశీలకు లుగా జిల్లాకు చెందిన నాయకులను పలు జిల్లాలకు నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, నిర్మల్ జిల్లాకు పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మంచిర్యాల జిల్లాకు సహాయ పరిశీలకుడిగా జిల్లాకు చెందిన రాంభూపాల్, కామారెడ్డి జిల్లాకు సహాయ పరిశీలకుడిగా వేణుగోపాల్ యాదవ్‌లు నియమితులయ్యారు. అదేవిధంగా జిల్లాకు పరిశీలకుడిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, తిరుపతిలు నియమితులయ్యారు. జిల్లా పరిశీలకులుగా నియమితులైన నాయకులు ఆయా జిల్లాలకు వెళ్లి పార్టీ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు స్థానిక ప్రజాప్రతి నిధులను సమన్వయం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయాలని పార్టీ అధిష్టానం ఆదేశించింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు జిల్లా పరిశీలకుల నియామకం చేశారు. ఈ మేరకు తనను నిర్మల్ పరిశీలకుడిగా నియమించినందుకు శేఖర్‌గౌడ్ మహేష్‌కుమార్‌గౌడ్, మీనాక్షి నటరాజన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

వర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్‌గా వాసం చంద్రశేఖర్ నియామకం

డిచ్‌పల్లి, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్‌గా డా.వాసం చంద్రశేఖర్‌ను నియమిస్తూ వీసీ ప్రొ.యాదగిరిరావు, రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరిలు నియామక ఉత్తర్వులు గురువారం అందజేశారు. ప్రస్తుతం వర్సిటీలో ఎన్ఈపీ నోడల్ ఆఫీసర్, రూసా కో ఆర్డినేటర్‌గా చంద్రశేఖర్ విధులు నిర్వహిస్తున్నారు. గతంలో చంద్రశేఖర్ ఫార్మాసూటికల్ విభాగాధిపతి, పాఠ్యప్రణాళిక సంఘం అధ్యక్షుడు, ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ డైరెక్టర్, యూజీసీ డైరెక్టర్, బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా వాసం చంద్రశేఖర్ తన నియామకంతో వీసీ, రిజిస్ట్రార్‌లకు ధన్యవాదలు తెలిపారు. నియామకం పట్ల టీచర్స్ సోసియేషన్ అధ్యక్షుడు ఏ పున్నయ్య, సెక్రటరీ మోహన్ బాబు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి నాగరాజు, పాత నాగరాజు, బోయపాటి శిరీష, హర్షం వ్యక్తం చేశారు.



చంద్రశేఖర్‌కు అడ్మిషన్స్ డైరెక్టర్‌గా నియామక పత్రం అందజేస్తున్న వీసీ

కలెక్టరేట్‌లో ఎండలోనే వాహనాలు

● సరైన పార్కింగ్ సదుపాయం లేక ఉద్యోగుల ఇబ్బందులు ● షెడ్లు ఏర్పాటు చేయాలని ఉద్యోగుల వేడుకోలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయలతో ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే దగ్గర ఉండాలనే ఉద్దేశంతో నిర్మించిన నూతన సమీకృత కలెక్టరేట్ వద్ద సరైన వసతులు లేక ఉద్యోగులు, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పార్కింగ్ కోసం సరైన వసతులు లేకపోగా వాహనాలన్నీ ఎండలోనే పెట్టాల్సి ఉండటంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి సైతం సరైన వసతులు లేకపోగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో పగటిపూట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగా నమోదు అవుతుండటంతో ప్రజలే మధ్యాహ్నం సమయాల్లో బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. పెట్రోల్‌తో నడుస్తున్న వాహనాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలాంటి నీడ లేకుండా ఎండలో ఉండటంతో ఎక్కడ వాహనాలు పాడవుతాయోనన్న భయాందోళనలో ఉద్యోగులు ఉన్నారు. ఇతర ప్రాంతాల నుంచి సమస్యల కోసం వస్తున్న వారు సైతం తమ వాహనాలను ఎండలోనే పెట్టి కార్యా లయాలకు వెళ్తున్నారు. నిత్యం ఎండలో వాహనాలను పెడుతుండటంతో వాహనాలు చెడిపోతున్నాయని ఇతర జిల్లాల్లో ఉద్యోగుల వాహనాల కోసం షెడ్‌లు ఏర్పాటు చేయగా.. ఇక్కడ మాత్రం షెడ్‌లు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కలెక్టరేట్ ఉద్యోగులు చెబుతున్నారు. ఉన్నతాధికారుల వాహనాలకు మాత్రం షెడ్లు ఉండగా సాధారణ ఉద్యోగుల వాహనాలు నిలిపేందుకు ఎలాంటి షెడ్లు లేకపోవడంతో వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి వాహనాల కోసం షెడ్‌లు ఏర్పాటుచేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.







నిజామాబాద్ కలెక్టరేట్‌లో ఎండలో ఉన్న వాహనాలు

పిల్లల్లో స్విమ్మింగ్‌పై పెరుగుతున్న ఆసక్తి

● వేసవిలో జిల్లాలో పెరుగుతున్న ఈత నేర్చుకునే వారి సంఖ్య
● స్విమ్మింగ్‌తో మెరుగైన ఆరోగ్యం

ఆర్మూర్‌రూరల్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): ఇప్పటి యువతరం పల్లెలకు దూరమై పట్టణాలకు దగ్గరవుతున్నారు. విద్యార్థి దశ నుంచే చదువుపై దృష్టి పెట్టి ఈతను నేర్చుకోవడాన్ని విస్మరిస్తున్నారు. ప్రతీ ఒక్కరికి ఈత వచ్చి ఉండాలి. తల్లిదండ్రులు బిజీబిజీ జీవితాలు. చిన్నారులపై చదువు ఒత్తిడి ఇత రాత్ర కారణాల వల్ల ఈనాటి పిల్లలకు ఈత రాకపోవడం పరి పాటైంది. చిన్నారులకు ఈత నేర్పించడానికి వేసవి కాలంలో అను వుగా ఉంటుంది. పట్టణాలలో తమ పిలలలకు ఈత నేర్పించడానికి తల్లి దండ్రులు స్విమ్మింగ్‌ఫుల్‌లను ఆశ్రయిస్తున్నారు. దీంతో స్విమ్మింగ్ ఫూల్స్ ఈ వేసవి సెలవులలో రద్దీగా ఉంటోంది. దీంతో స్విమ్మింగ్ ఫూల్‌లు నిత్యం ఈత ప్రేమికులతో కళకళ లాడుతున్నాయి. పట్టణాలలో స్విమ్మింగ్ ఫూల్‌లలో ఉదయం, సాయంత్రం తమ చిన్నారులకు తల్లి దండ్రులు ఈత నేర్పించడంలో నిమగ్నమయ్యారు. అంతేగాకుండా వయో భేదం లేకుండా పెద్దలు సైతం ఈత నేర్చుకోవడానికి ఆసక్తి చూపుతు న్నారు.



ఈత నేర్చుకుంటున్న విద్యార్థులు



నీటి తొట్టిలో ఈత కొడుతున్న పిల్లలు

ద్వితీయ శ్రేణి పట్టణాలలో ఇబ్బందులు

పెద్ద పెద్ద నగరాలలో స్విమ్మింగ్ ఫుల్స్ క్లబ్‌లు ఉండడం వల్ల చిన్నారులకు ఈత నేర్పించడానికి వసతులు ఉన్నాయి. కానీ ద్వితీయ శ్రేణి పట్టణాలలో ఎలాంటి వసతులు లేకపోవడంతో పిల్లలు ఈతకు దూరంగా ఉంటున్నారు. చెరువుల్లో నీరు లేకపోవడం, చెరువులో నీరున్నప్పటికి జేసీబీతో తీసిన గుంతల్లో నీరు నిలిచి ప్రమా దకరంగా తయారైంది. గతంలో ఉన్న వ్యవసాయబావులు కనుమరుగవ్వడంతో గ్రామాలలో పిల్లలకు ఈత నేర్చుకోనే వసతులు ఉండక పోవడంతో అసౌకర్యానికి గురవు తున్నారు.

ఈతకు దూరమవుతున్న పిల్లలు

మండలంలో, గ్రామీణ ప్రాంతాలలో ఈత నేర్చుకోవడానికి వసతులు లేకపోవడంతో ఈతకు పిల్లలు దూరమవుతున్నారు. గతంలో పల్లెల్లో చెరువులు, కుంటలు వ్యవసాయబావులు అన్ని కాలాలలో నీటితో కళకళ లాడేవి. ఆ రోజుల్లో ప్రతీ విద్యార్థి వేసవి లో ఈతకు వెళ్ళేవారు. తల్లి దండ్రులు ఈత నేర్చుకోవడానికి ప్రోత్సహించే వారు. కాలక్రమేన వ్యవసాయ బావులు కరువై బోరు బావులు రావడంతో చెరువుల్లో నీరు లేక పోవడం పిల్లల ఈత నేర్చుకోవడానికి ఇబ్బంది గా మారింది. కొన్ని గ్రామాల్లో వ్యవసాయ క్షేత్రాల్లో నీటి కుండీలలో, దోబి ఘాట్‌ల వద్ద పిల్లలు ఈత నేర్చు కోవడానికి వెళ్తున్నారు. గ్రామాల్లో, మండలాల్లో సైతం పి ల్లలు ఈత నేర్చు కోవడానికి సిమ్మింగ్ ఫుల్స్ ఏర్పాటుకు స్వచ్చంద సంస్థలు ముందుకు రావాలి. అప్పుడే గ్రామీణ ప్రాంత పిల్లలకు పూర్తి స్థాయిలో ఈత నేర్చుకోవడానికి సౌకర్యంగా ఉంటుంది.

ఈతతో ఎన్నో ఉపయోగాలు

ప్రతీరోజు స్విమ్మింగ్ చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఈత మంచి వ్యాయామం. ఈత కొట్టడం వల్ల కాళ్ళు, చేతులు శరీర భాగాలు కదిలి కాళ్ళనొప్పులు, కీళ్ళనొప్పులతో పాటు ఇతర జబ్బులను రాకుండా ఈత ఉపయోగపడుతుందని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఊబ కాయులు, బరువు తగ్గాలంటే వారికి ఈతకొట్టడమే శ్రేయస్కారం. అధిక బరువు ఉన్నవారు తమ ఒంట్లో కొవ్వు కరిగించుకోవడానికి వ్యాయామం, నడకలాంటివి చేస్తుంటారు. దీనివల్ల బరువంత మోకాళ్ళ, పాదాలపై పడి అనారోగ్యానికి గురవుతున్నారు. అలాంటి వారికి ఈత చక్కటి వ్య యమమని వైద్యులు సూచిస్తున్నారు. అదేవిధంగా స్విమ్మింగ్ ఫూల్‌లో నిష్ణాతులైన కోచ్‌లు ఉండాలి. స్పోర్ట్ అథారిటీ ద్వారా ఏడాది పాటు డిప్లొమా చేసిన వారికి కోచ్‌లుగా అవకాశం ఇస్తుంటారు. క్వాలిఫైడ్ కోచ్‌లతో ఈత నేర్చుకునే వారికి సహకారం లభిస్తుంది.

తల్లిదండ్రులు ఆసక్తి చూపాలి

తమ పిల్లలకు ఈత నేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపాలి. వేసవిలో పిల్లలకు ఈతకొట్టడం, చెరువులో స్నానాలు అంటే సరదాగా ఉంటుంది. అలాంటి సరదాలే ఒక్కొక్కసారి ప్రాణాలమీదికి వస్తుంది. పిల్లలో ఈతనేర్చుకునే ఆసక్తి ఉంటే తల్లి దండ్రులు తాము తోడుగావెళ్లి గ్రామాలలో వ్యవసాయా క్షేత్రాలలోని నీటి కుండీల వద్ద దగ్గర ఉండి ఈత నేర్పించాలి. పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారో ఎలా వెళ్తున్నారన్న విష యాన్ని నిత్యం గమనించాలి. ఉదయం, సాయంత్రం పిల్లలకు ఈత నే ర్పించడానికి సమయం కేటాయిస్తే వారికి త్వరగా ఈతకొట్టడం రావడమే కాకుండా ఆ సమయంలో ఫోన్‌లకు, టీవీలకు దూరంగా ఉండగలుగు తారు.

హైమాస్ట్ లైట్ల బిగింపు

మహమ్మద్‌నగర్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హసన్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బొగ్గు గుడిసె ప్రధాన చౌరస్తాలో నాలుగు నెలల నుంచి హైమాస్ట్ లైట్లు వెలుగక పోవడంతో ఈ నెల 13న వెలుగునివ్వని హైమాస్ట్ లైట్లు అనే కథనాన్ని ప్రచురించడంతో అధికారులు స్పందించారు. గురువారం హైమాస్ట్ లైట్లు బిగించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ పంచాయతీలో నిధులు లేక సొంత డబ్బులు ఖర్చుచేసి మరమ్మతులు చేసినట్లు తెలిపారు. సిబ్బంది సరిగా లేకపోవడంతో కాస్త ఆలస్యమైన మరమ్మతులు చేపట్టామని అన్నారు.



హైమాస్ట్ లైట్లు వెలుగుతున్న దృశ్యం

వక్ఫ్ సవరణ బిల్లుపై బీజేపీ అవగాహన సదస్సు

మహమ్మద్‌నగర్,ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ బిల్లుపై వచ్చిన అపోహలను తొలగించడానికి బీజేపీ ఆధ్వర్యంలో జనజాగరణ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు పోలీసు రాజు పటేల్ తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు సృష్టించడమే కాకుండా శాంతి భద్రతల సమస్యలు తలెత్తేలా చేస్తున్నారని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయంతో ఇప్పటివరకు ఎలాంటి నిరుపేద ముస్లిం కుటుంబాలకు లబ్ధి చేకూరలేదని, కొందరి వద్దనే ఆస్తులు ఉండడంతో వారు దనికులుగా మారి వక్ఫ్‌బోర్డును శాసించే స్థాయికి ఎదిగారని తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం ఏ మతానికి వ్యతిరేకం కాదని ఇది ప్రజా ప్రయోజనాలు కాపాడే చట్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, యాదయ్య, సాయిబాబా, రాములు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నిత్యావసరాలు, దుస్తుల అందజేత

ఎల్లారెడ్డి, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేవల్లేవాడ గ్రామానికి చెందిన కుమ్మరి పెద్దనాగయ్యకు చెందిన నివాసపు గుడిసె ఈనెల 13వ తేదిన గ్యాస్ సిలిండర్ పేలి దగ్ధమైంది. బాధిత కుటుంబాన్ని మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ గురువారం పరామర్శించారు. నెలకు సరిపడా నిత్యావసరాలతోపాటు దుస్తులు, దుప్పట్లు అందజేశారు. వేసవి కావడంతో వాకిట్లో పడుకున్న సమయంలో అగ్ని ప్రమాదం సంభవించిందని, ఒకవేళ గుడిసెలో పడుకుని ఉంటే కుటుంబ సభ్యులందరూ సజీవ దహనమయ్యే వారమని బాధితులు కన్నీరు పెట్టుకున్నారు. బాధితులకు సత్యనారాయణ మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, మాజీ జడ్పీటీసీ సామెల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎంపీ పరామర్శ

బీర్కూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండలం దామరాంచ గ్రామానికి చెందిన రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎక్బాల్ అనారోగ్యం మృతిచెందడంతో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి దామరాంచలోని బాధజత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పటిష్టత కోసం ఎక్బాల్ ఎంతగానో కృషి చేశారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఎక్బాల్ కుటుంబ సభ్యులకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని అన్నారు. ఆయన వెంట డీసీసీబీ డైరెక్టర్, దామరాంచ విండో అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి , కమ్మ సత్యనారాయణ, మంత్రి గణేష్ తదితరులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని నరంపల్లి గ్రామానికి చెందిన చిన్నబాపురాజు(45) అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. రాజుకు కల్లు తాగే అలవాటు ఉండడంతో పలుసమయాల్లో అతని స్నేహితులు ఇంటివద్ద వదిలివెళ్తుంటారు. ఎప్పటిలాగే బుధవారం రాత్రి కూడా స్నేహితులు ఇంటివద్ద వదిలేసి వెళ్లగా కాసేపటికి కుటుంబీకులు అతనిని పరిశీలించారు. ఎలాంటి కదలికలు లేకపోవడంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని తెలిపారు.అతని ఒంటిపై రక్తపు మరకలు ఉండడంతో కుటుంబీకులు అనుమానాలు వ్యక్తం చేస్తు పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిసింది.

ఆగిఉన్న లారీని ఢీకొన్న వాహనం

కామారెడ్డిటౌన్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం శాబ్దిపూర్ శివారులో జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఆగిఉన్న లారీని మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ వైపు వెళ్తున్న ఏపీ 04టీయూ 1994 నంబర్ గల లారీ శాబ్దిపూర్ శివారులో మేఘన హోటల్ వద్ద పార్కింగ్ చేసి ఉండగా వెనుక నుంచి వచ్చిన ఏపీ 31టీజే5567 నంబర్ గల లారీ పార్కింగ్ చేసి ఉంచిన లారీని వెనుకనుంచి ఢీకొట్టడంతో లారీ క్యాబిన్ నుజ్జునుజ్జు అయింది. లారీ డ్రైవర్ రాములు క్యాబిన్‌లో చిక్కుకుని స్వల్ప గాయాలపాలవడంతో పోలీసులు అతనిని సురక్షితంగా బయటకు తీశారు. బాధితున్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

వ్యక్తిపై దాడి.. కేసు నమోదు


ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని హాజీపూర్ కట్టకింది తండా గ్రామానికి చెందిన మాలవత్ గురునాథ్‌పై దాడిచేసిన సోమేశ్వర్‌పై కేసు నమోదుచేసినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. గత సంవత్సరం సోమేశ్వర్ పోలంలో గురునాథ్ కేజీవీల్‌పై పనిచేశాడు. ఈ పనికి సంబంధించిన డబ్బులు ఇవ్వలేదు. ఈనెల 23 న సోమేశ్వర్ తన పోలంలో హార్వేస్టర్ ద్వారా వరి కొయిస్తుండగా గురునాథ్ తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వాలని అప్పటివరకు వరికోతను నిలిపివేయాలని డ్రైవర్‌కు హెచ్చరించాడు.ఈ విషయంపై సోమేశ్వర్ కోపంతో గురునాథ్ ఇంటికి వెళ్లి దాడిచేయడంతో తలకు,చేతికి గాయమైంది. గురునాథ్ భార్య మౌనిక ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

జల్దిపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

లింగంపేట, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట మండలంలోని జల్దిపల్లిలో గురువారం 100పశువులకు గాలికుంటు టీకాలను వేసినట్లు వైద్యురాలు అన్నా జోనస్ తెలిపారు. 55ఆవులకు, 45గేదలకు టీకాలు వేసినట్లు ఆమె తెలియజేశారు. రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రవి, గోపాలమిత్ర ఎజాజ్‌లతో పాటు రైతులు ఉన్నారు.

ఉద్యోగాల భర్తీలో జరిగిన

అవినీతిపై స్పందించండి



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న బాధితులు, విద్యార్థిసంఘనాయకులు

కామారెడ్డిటౌన్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మెడికల్ కళాశాలలో ఉద్యోగాల భర్తీలో జరిగిన అవినీతిపై స్పందించి న్యాయం చేయాలని అభ్యర్థులు రవి, అరవింద్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డిని కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన చేపట్టిన ఉద్యోగ నియామకాలలో అవినీతి జరిగిందని గత 28 రోజులుగా పోరాటం చేస్తున్న అధికారులు నిమ్మకు నిరేత్తినట్లుగా వ్యవహరించారని తెలిపారు. తీరా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎలాంటి అవకతవకలు జరగలేదని నిరాధారమైన ఆరోపణలు అని తెలిందని ప్రకటన జారీచేశారని అన్నారు. అసలు బాధితులను పిలిచి విచారణ జరపకుండా ఏ విధంగా ప్రకటన విడుదల చేశారో తెలుపా లని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలో భర్తీ అయిన ఉద్యోగాల విషయంలో తనకు సంబంధం లేదని అంత ఏజెన్సీ, ఉన్నతాధికారులే భర్తీ చేశారని చెప్పుకుంటూ వచ్చిన ప్రిన్సిపాల్ ఇప్పుడు ఏ విధంగా ప్రకటనలు జారీచేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉద్యోగాల్లో అవకతవకలు జరిగాయని తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యేకు సైతం పలు అంశాలను వివరించామని తెలిపారు. న్యాయం జరగకపోతే కోర్టుకెళ్లి అయినా పోరాటాలు చేయడానికి వెనుకాడమని హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థల పరిశీలన

నిజాంసాగర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ మండలం అరేపల్లి గోర్గల్, వెలగనూరు, నర్సింగ్‌రావుపల్లి, మంగుళూరు గ్రామాలలో గురువారం మండల స్థాయి అధికారులు ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ఇళ్ల లబ్ధిదారుల స్థలాలను ఎంపీడీవో గంగాధర్ గ్రామాల కార్యదర్శులు అంజయ్య యోగేశ్వర్, జ్యోతి, గంగప్రసాద్‌లు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే లబ్ధిదారుల వివరాలను ఇండ్ల స్థలాలను పరిశీలించారు. ఇండ్లు అరేపల్లిలో 18, గోర్గల్‌లో 11, వెలగనూరులో 14, నర్సింగ్‌రావు పల్లిలో 14 మంగళూరు గ్రామలో 12 చొప్పున ఇల్లు మంజూరయ్యాయని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. వచ్చే నెల 5వ తేదిలోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జారీ అవుతాయని ఆయన తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు విడతల వారీగా బిల్లులు చెల్లించేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక రూపొందిస్తుందని ఆయన తెలిపారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ సర్వే

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లి గ్రామంలో గురవారం ఇందిరమ్మ ఇండ్ల లబిదారుల గుర్తింపు సర్వే కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల కిందట గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ వారు గ్రామంలో ఇండ్లు నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారుల ప్రతిపాదన పంపారని తెలిపారు. ఇందులో ఎవరెవరికి స్వంత స్థలం ఉంది, స్థలం లేని వారు ఎవరైనా ఉన్నారా, సర్వేలో పేర్లు ఇచ్చిన వారు ఇండ్లు నిర్మించుకునేందుకు సిద్ధంగా ఉన్నారా లేదా అనే వివరాలు సర్వే నిర్వహించడం జరిగిందని ఎంపిడివో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం, జొన్న కొనుగోలు కేంద్రాల ప్రారంభం

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటేపల్లిలో గురువారం ధాన్యం, జొన్నకొనుగోలు కేంద్రాలను చిన్నకొడప్‌గల్ సహకార సంఘ చైర్మన్ నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. క్వింటా జొన్నలకు 3371 రూపాయలు, వరి ఏ గ్రేడ్ రకానికి 2320 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘ వైస్‌చైర్మన్ గంగా గౌడ్, సహకార సంఘ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, కార్యదర్శి హన్మగౌడ్, ఏఈవో రూప, నాయకులు మల్లప్ప పటేల్, మొహీద్దీన్, పెంటన్న, మొగులా గౌడ్, లలితా గంగారెడ్డి, కుమ్మరి సాయిలు,రాంచందర్, విఠల్, శంకర్, లాలు, అశోక్, సంగన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

రబీలో రైతులు సాగులో జొన్న పంట పరిమితిని 8.65 క్వింటాళ్ల నుంచి 14 క్వింటాళ్లకు సీఎం రేవంత్‌రెడ్డి పెంచడంతో మండలంలోని కాటేపల్లిలో గురువారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజాంసాగర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని అచ్చంపేట్ సొసైటీ పరిధిలోగల మంగ్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఘనంగా ప్రారంభించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. గ్రామంలో ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభం వల్ల రైతులు పంటను నేరుగా న్యాయమైన ధరలకు అమ్ముకునేఅవకాశం పొందుతారన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

మద్నూర్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయస్వామి ఆలయ హుండీని గురువారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించారు. ఇటీవల ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవం సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో రావడంతో హుండీ రూ. 5,09,370 నగదు రూపంలో వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్ వెల్లడించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, నాయకులు హనుమాన్లు స్వామి, వెంకటమహారాజ్, రామ్ మహరాజ్, అరవింద్ మహారాజ్, సీనియర్ అసిస్టెంట్ వేణు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పడిన కష్టాలను అందరూ తెలుసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, ఏప్రిల్24 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, చిన్ననాటి నుంచి ఆయన పడిన కష్టాలు, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలకపాత్రను గ్రామగ్రామానికి వెళ్లి వివరించాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జీవిత చరిత్రపై సదస్సు నిర్వహించారు. అంతకుముందు కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాడవాడలో సమావేశాలు పెట్టి అంబేద్కర్ జీవిత చరిత్రను వివరించాలని అన్నారు. ప్రతీఒక్కరు చిన్ననాటి నుంచి ఆయనపడ్డ కష్టాలను, అతిపెద్ద భారత రాజ్యాంగ నిర్మాణంలో పోషించిన కీలకపాత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ స్వతంత్రం అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, తమ కుటుంబసభ్యులకు భారతరత్నలు ఇప్పించుకున్న చరిత్ర కలిగిన నెహ్రూ కుటుంబసభ్యులకు అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడానికి కూడా మనసురాలేదని అన్నారు. బీజేపీ సంకీర్ణంలోని ప్రభుత్వం వారికి భారతరత్న ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యేవరకు కూడా పార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం లేదని, ఆయన విగ్రహాన్ని పార్లమెంట్‌లో ప్రతిష్ఠించిన చరిత్ర బీజేపీఅని గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్రమోదీతో సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు నీలం రాజులు, మాజీ ఎమ్మెల్యే అరుణతార, మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు, రాష్ట్రకార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, రంజిత్ మోహన్, జిల్లా ప్రధానకార్యదర్శి నరేందర్‌రెడ్డి, రాము, రవీందర్‌రావు, కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం!

(3వ పేజీ తరువాయి)

సూచిస్తువస్తున్నారు.కాని కేసుల నమోదు చేయడంలో విచారణ చేపట్టడంలో తీవ్రనిర్లక్ష్యం వహిస్తున్నారని పైగా వారికి నచ్చినట్లుగా స్టేషన్‌లలో ప్రవర్తిస్తున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు.

నిర్లక్ష్యం వహిస్తున్నవారిపై వేటు వేస్తున్నా మారని తీరు

జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీ రాజేష్‌చంద్ర నిత్యం ఏదో పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి ప్రజలకు అందించాల్సిన సేవలు, కేసుల నమోదు, విచారణపై వివరిస్తున్నాడు. పైగా ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నవారిపై అవసరమైతే వేటుకు సైతం వెనుకాడడంలేదు. ఇటీవల ఎస్పీ తాడ్వాయి పోలీసుస్టేషన్‌కు తనిఖీలకు వెళ్లిన సమయంలో ఎస్సై చెప్పపెట్టకుండా ఎక్కడికో వెళ్లడంతో విచారణ జరిపి సదరు ఎస్సైపై వేటు వేశారు. మరికొన్నిచోట్ల కానిస్టేబుల్‌లు ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో వారిపైన చర్యలు తీసుకున్నారు. మరో హెడ్‌కానిస్టేబుల్ ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపి అతనిని సస్పెండ్ చేశారు. ఇలా ఎస్పీ బాధితులకు అండగా నిలుస్తూ ఏ ఒత్తిళ్లకూ తలొగ్గకుండా స్టేషన్ మెట్లు ఎక్కిన వారికి న్యాయం చేయాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరికలు జారీచేస్తున్నారు. అయిన ఆయా పోలీసుస్టేషన్‌ల ఎస్సైలు తమ పనితీరును మార్చుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రైస్‌మిల్లుల తీరుపై రైతన్నల ఆగ్రహం

(3వ పేజీ తరువాయి)

మొండికేసారు. దీంతో స్థానిక తహసిల్దార్ ఈ విషయమై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్యను పరిష్కరిస్తారని రైతులకు హామీ ఇవ్వడంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ ఉన్నతాధికారులతో మాట్లాడి చీనూర్ గ్రామానికి ఇదివరకు అలాట్ చేసిన మాచారెడ్డి మండలం ఫరీద్ పేటకు చెందిన శ్రీ సాయి మహదేవ్ రైస్‌మిల్లును తొలగించి ఇదే మండలంలోని భవాని పేట గ్రామానికి చెందిన మహేశ్వరి బైల్డ్ రైస్ మిల్లును అలాట్ చేసినట్టు తహసిల్దార్ రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో కాంటాను తిరిగి తహసీల్దార్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన రైతు నాయకులు హన్మంత్ రెడ్డి, కాంత రెడ్డి, నారాయణరెడ్డి, సొసైటీ డైరెక్టర్ సిద్దయ్య, మేకల నారాయణ, మేకల కిష్టయ్య, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంటా చేయరు.. కష్టాలు తీర్చరు

సదాశివనగర్: మండలంలోని మల్లుపేటలో గత 20రోజులుగా వడ్ల కల్లాల వద్ద కుప్పలు పోసినా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కాంటాలు చేయడం లేదని మాజీ జడ్పీటీసీ పడిగల రాజేశ్వర్‌రావు అన్నారు. వరి ధాన్యం కల్లాల పరిశీలనలో భాగంగా గురువారం మల్లుపేట వరికొనుగోలు కేంద్రాన్ని రైతులతో కలిసి సందర్శించారు. కొనుగోలుకేంద్రాల్లో వరిధాన్యం తూకం వేయడానికి హమాలీలు దొరకడం లేదని అధికారులు తెలపడం ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. రెండురోజుల్లో వడ్లను తరలించడానికి ఏర్పాట్లు చేయకపోతే రైతులతో కలిసి రాస్తారోకో చేస్తామని తెలిపారు. ఎండవేడిమి అధికంగా ఉండడంతో కల్లాల వద్ద రైతులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని వడదెబ్బ వల్ల రైతులకు ఇబ్బంది కలిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు హనుమాన్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, రైతులు గోవర్ధన్, స్వామి, పాల్వంచ చిన్నసాయిలు,గంగారం, లావణ్య,అనుషవ్వ, లక్ష్మీ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే సర్కారు లక్ష్యం

(3వ పేజీ తరువాయి)

విద్యను అందించడమే సర్కారు లక్ష్యం నియోజకవర్గాల నుంచి పేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండాలని వారికి ఎల్లప్పుడూ విద్యను అందించడంలో వెనకాడమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎస్ఆర్ఎస్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలను దేశంలోనే టాప్ ఐదు కాలేజీల్లో ఈ కాలేజీ ఉండే విధంగా అధ్యాపకులు విద్యార్థులు కష్టపడాలని ఆయన తెలిపారు. త్వరలోనే నర్సింగ్ కళాశాల కూడా పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉన్నతమైన లక్ష్యసాధన కోసం విద్యార్థులు కష్టపడి చదవాలని పోటీ ప్రపంచానికి దీటుగా భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆయన పేర్కొన్నారు.

గోల్డెన్ జూబ్లీ దిశగా ముందుకు సాగాలి..

ఎస్ఆర్ఎన్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అత్యున్నత స్థాయికి తీసుకువెళ్లాలని, ఈ కాలేజీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఇప్పటితో ఆగకుండా గోల్డెన్ జూబ్లీ కొనసాగాలని ఉన్నత విద్యాశాఖ కమిషనర్ దేవసేన అన్నారు. ఎస్ఆర్ఎన్‌కే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఒక సంకల్పంతో ఈప్రాంత పేద, మధ్యతరగతి కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన కళాశాల అని, దీన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ప్రశంసించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ వేడుకలు గోల్డెన్ జూబ్లీ వరకు సాగాలని, ఎమ్మెల్యే పోచారం పాల్గొనాలని, అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని అన్నారు.

కళాశాల ఏర్పాటులో పోచారం కృషి చాలా ఉంది: ఎంపీ

ఎస్ఆర్ఎన్‌కే కళాశాల ఏర్పాటు, అభివృద్ధిలో పోచారం కృషి చాలా ఉందని ఎంపీ సురేష్ షెట్కార్ ప్రశంసించారు. స్థలప్రదాత అయిన ఖేడియా వల్లే ఇంత గొప్ప కళాశాల ఏర్పాటు సాధ్యం అయిందన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, పోచారం సురేందర్ రెడ్డి, పోచారం భాస్కర్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, వికాస్ మెహతా ఖేడియా మనుమడు రోహిత్ కేడియా, ప్రిన్సిపాల్ వేణుగోపాలస్వామి, బాన్సువాడ నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు పూర్వవిద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గురువారం హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్వాములు మాట్లాడుతూ గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించనునట్లు తెలిపారు. దాతలు ముందుకురావాలని కోరారు.

మామిడి తోటకు నిప్పుపెట్టిన దుండగులు

భిక్కనూరు, ఏప్రిల్ 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచాపూర్ గ్రామంలో మామిడి తోటకు గుర్తుతెలియని దుండగులు గురువారం తెల్లవారుజామున నిప్పు అంటిచారని బాధితుడు చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మామిడి తోటకు నిప్పంటించడంతో తోటలోనే 30 మామిడి చెట్లు,ఐదు టేకు చెట్లు, డ్రిప్‌పైపులు, విద్యుత్ వైర్లు కాలిపోయినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రమాదంతో తనకు సుమారు 5 లక్షల రూపాయల నష్టం వాటిల్లిందని భిక్కనూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు.

ఉగ్రదాడికి నిరసనగా భారీ ర్యాలీ

● ఉగ్రవాదాన్ని తరిమికొట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటూ బీజేపీ నాయకుల నినాదాలు



లింగంపేటలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



భిక్కనూరులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న నాయకులు

భిక్కనూరు, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వహించి ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సినిమాటాకిస్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళ్లు అర్పించారు.అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరాం వెంకటేష్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

లింగంపేట: జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో హిందు పర్యాటకులపై దాడి చేసి విచక్షణ రహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలకు నిరసనగా గురువారం బీజేపీ ఆధ్వర్యంలో పాకిస్తాన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. వెంటనే ఉగ్రవాద మూకలను జమ్ముకాశ్మీర్ నుంచి తరమి కొట్టాలని, ఈ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులను కాల్చిచంపాలని, దొరికిన ఉగ్రవాదులకు ఉరిశిక్ష విదించాలని వారు డిమాండ్ చేశారు. దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అంబేద్కర్ చౌరాస్తాలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతికుమార్, రాష్ట్ర నాయకుడు బాపురెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దత్తురాంలు, మండల ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్, మహారాజుల మురళి, రజనీకాంత్, ఉదయ్, బాలయ్య, సంగీత, నవీన్, ఎల్లేషం, గణస్రష్‌లతో పాటు నాయకులు ఉన్నారు.


కొవ్వొతులతో నిరసన ర్యాలీ

బీబీపేట: బీబీపేట మండల కేంద్రంలో ఉగ్రదాడులకు నిరసనగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గురువారం సాయంత్రం 7గంటలకు ఆర్యవైశ్య సంఘం నుంచి బస్టాండ్ చౌరస్తాలోని ఐమాక్స్‌వరకు ర్యాలీ నిర్వహించి నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయంగా అమాయకులను చంపిన ఉగ్రవాదులను శిక్షించాలని అన్నారు.

నెమలి సాయి ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని నెమలి ఆలయంలో గురువారం భక్తులు సాయి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నెమలి సాయి ఆలయం మినీ షిరిడిగా అవతరించిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - గుడ్ బ్యాడ్ ఆగ్లి
ప్రియా 70 - జాక్
ప్రియా 35 - అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి

బాన్సువాడ

మహేశ్వరి - ఓదెల 2
వెంకటేశ్వర - ఒక్కడు

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	120	140	170
వెన్‌కాబ్(కిలో)	130	150	190

